
పాత్రికేయ వృత్తిలో
జిల్లా, మండల
రిపోర్టర్లు
అక్షర రేఖ 9440231967 7989694528



# అక్షర రేఖ
తెలుగు దినపత్రిక
Simultaneously Published from Adilabad
RNI NO. TELTEL /2012/44706
సోమవారం 20 ఏప్రిల్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


## ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు

- ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- రాష్ట్రంలో ఐదారు రోజులపాటు ఉరుములు
- మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు
- అప్పటి వరకు తేలిక పాటి, మోస్తరు వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలు, రైతులకు హెచ్చరించిన వాతావరణశాఖ



హైదరాబాద్

రాష్ట్రంలో ఐదారు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉపరితల చక్రవాత అవర్తనం, ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఉపరితల ఆవర్తనం, క్యుములో నింబస్ మేఘాలు, ద్రోణి కారణంగా ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. నేటి నుంచి ఈ నెల 24 వరకు తేలిక పాటి మోస్తరు - మిగతా3లో



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది
- బంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్
- టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది

# రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి...

- తూర్పున సీఎం.. పశ్చిమాన మాజీ సీఎం
- తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువు ఉమ్మడి కరీంనగర్ జిల్లా
- ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది
- ఇక్కడ జరిగే ప్రతీ చిన్న పరిణామం రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం



కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువు. ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది. ఇక్కడ జరిగే ప్రతీ చిన్న పరిణామం రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రంగా తెలంగాణ రాజకీయాల్లో ఈనెల 20న సోమవారం ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకోనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లా పర్యటనలు కేవలం స్థానిక రాజకీయాలకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తూర్పు ప్రాంతాల్లో - మిగతా3లో

## 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

- రాజకీయ పార్టీలకు ఈసీ సూచన
- 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌ల గుర్తింపు, తొలగింపు
- సీ-విజిల్‌లో వచ్చిన 3,10,393 ఫిర్యాదులకు పరిష్కారం
- ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే
- చట్టపరమైన నిబంధనలను పార్టీలన్నీ పాటించాలి



## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

- సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్
- జాతీయ రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌కు పూర్తి నిషేధం
- అనధికార దాబాలు, హోటళ్లు 60 రోజుల్లో తొలగించాలి
- 75 రోజుల్లో అమలు నివేదిక సమర్పించాలని కేంద్రానికి ఆదేశం

# ఆ ఇద్దరి పేర్లు ఆమోదించండి



- గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరిన సీఎం
- ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్
- ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది

హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాల ని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబం ధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్య మంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా - మిగతా3లో




## జేఎన్‌టీయూహెచ్ తనిఖీల్లో అవినీతి పర్వం

- అడిగినంత ఇస్తేనే అనుమతికి సిఫార్సు!
- ప్రతిఏటా జేఎన్‌టీయూహెచ్ తనిఖీలు
- ఈ వ్యవహారంలో కొందరు ఆచార్యుల అక్రమ వసూళ్లు
- వారు అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ తలలు పట్టుకుంటున్న కళాశాలల యాజమాన్యాలు

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలపై జేఎన్‌టీయూహెచ్ ఆచార్యులు తనిఖీలు నిర్వహిస్తారు. ఈ వ్యవహారం కొందరు ఆచార్యులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా వర్సిటీలో కీలక పదవిలో ఉన్న ఓ ఆచార్యుడు వస్తున్నారంటే కాలేజీ యజమానులు వణికిపోతున్నారు. ఆయన కాలేజీలో అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ - మిగతా3లో



## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

- రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక
- రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు
- ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



- ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ సూటి ప్రశ్న
- ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు
- ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..?
- ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదు



## బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

- 22 మంది మృతి
- తమిళనాడులోని విరుద్‌నగర్‌లోని బాణసంచా పరిశ్రమలో పేలుడు
- పలువురికి తీవ్ర గాయాలు
- మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. తమ దృష్టికి వచ్చిన 3 గంటల్లోగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి నకిలీ కంటెంట్‌ను రాజకీయ పార్టీలు తొలగించాలని పునరుద్ఘాటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మార్చి 15న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పటి నుంచి ఇప్పటిదాకా 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌లతో కూడిన సోషల్ మీడియా పోస్ట్‌లు, యూఆర్‌ఎల్‌లను గుర్తించి చర్యలు తీసుకున్నామని ఈసీ వెల్లడించింది. ఆయా ఫేక్ కంటెంట్‌లను తొలగించి, వాటిని పోస్ట్ చేసిన వారిపై పోలీసు స్టేషన్లలో ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేయించామని ఈసీ పేర్కొంది. వీటిపై బాధ్యుల నుంచి వివరణలు, ఖండనలను స్వీకరించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. సోషల్ మీడియా, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌లతో ముడిపడిన చట్టపరమైన నిబంధనలను రాజకీయ పార్టీలన్నీ తు.చ తప్పకుండా పాటించేలా ఎన్నికలు జరుగుతున్న అన్నిచోట్లా పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది.

**సీ-విజిల్ : 3,10,393 ఫిర్యాదుల పరిష్కారం**

మార్చి 15 నుంచి ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన 3,10,393 ఫిర్యాదులను పరిష్కరించినట్లు ఈసీ తెలిపింది. వీటిలో దాదాపు 96.01 శాతం పరిష్కారాలను, ఫిర్యాదు అందిన 100 నిమిషాలలోపే సాధించామని పేర్కొంది. ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సీ -విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తమకు సమాచారాన్ని అందించారని చెప్పింది.

**ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే!**

"రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రచార ప్రతినిధులు ఒకవేళ సోషల్ మీడియా వేదికల్లో ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను పోస్ట్ చేస్తే కచ్చితంగా దానికి ఏఐ జనరేటెడ్ లేదా సింథటిక్ కంటెంట్ లేదా డిజిటల్లీ ఎన్‌హ్యాన్స్‌డ్ లేదా ఏఐ ఆల్టర్డ్ కంటెంట్ అనే లేబుల్‌ను వినియోగించాలి. దీంతోపాటు ఆ పోస్ట్ చేస్తున్న సంస్థ వివరాలనూ బహిర్గతపర్చాలి. ఎన్నికల పారదర్శకత, ఓటర్ల విశ్వాసాన్ని పొందేందుకు ఇవన్నీ చేయాల్సిందే. అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉండే పోస్టులను ఐటీ చట్టం కింద నోటిఫై చేయబడిన ఐటీ నోడల్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. అన్నిచోట్లా పోలింగ్ తేదీలకు ముందు 48 గంటల పాటు కచ్చితంగా నిశ్శబ్ద కాలాన్ని పాటించాలి. ఈ వ్యవధిలో ఏ రూపంలోనూ అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రచారం చేయకూడదు. దీన్ని మీడియా వేదికలు, టీవీ ఛానళ్లు, రేడియోలు, పత్రికలు, సోషల్ మీడియా పాటించాల్సిందే" అని ఈసీ ఓ ప్రకటనలో తెలిపింది.

**మహిళా కోటాపై ప్రధాని ప్రసంగం కోడ్ ఉల్లంఘన- ఈసీకి సీపీఎం, సీపీఐ లేఖ**

లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి సీపీఎం, సీపీఐ ఆదివారం లేఖ రాశాయి. తమిళనాడు, బంగాల్‌లలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆ పార్టీలు ఆరోపించాయి. ఈ మేరకు ప్రధాని చేసిన ప్రసంగాన్ని భారత ప్రభుత్వ మీడియా సంస్థ దూరదర్శన్‌లో ప్రసారం చేయడంపైనా అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి. దేశ ప్రజల్లోకి రాజకీయపరమైన సందేశాన్ని పంపేందుకు ప్రభుత్వ మీడియా సంస్థను ప్రధాని వినియోగించుకోవడం అనేది స్వేచ్ఛా, పారదర్శక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని సీపీఎం, సీపీఐ పేర్కొన్నాయి. మార్చి 15 నుంచే అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అసోం, పుదుచ్చేరి, కేరళలలో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఈ అన్నిచోట్లా ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల ప్రక్రియ మే 4న జరగనుంది.

# బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం



తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణసంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 22 మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దూరం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి బాణసంచా తయారీ పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతకు పరిసరాలు కంపించిపోయాయి. సమీప ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ విషాధ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు. "విరుదునగర్ జిల్లా కాటానార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సహాయక చర్యలను వేగవంతం చేయడా నికి, బాధిత కుటుంబాలను ఓదార్చడానికి గౌరవ మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని కోరాను. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించాను."

**దిగ్భ్రాంతికరం**

మరోవైపు ఈ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారీ ప్రాణనష్టం సంభవించడం తమను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**కారణం ఏమిటి?**

తమిళనాడు విరుదునగర్ జిల్లా కాటునార్‌పట్టిలో ముత్తుమాణికంకు చెందిన 'వనజ ఫైర్‌క్రాకర్' ఫ్యాక్టరీ ఉంది. దీనికి ప్రభుత్వ అనుమతి ఉంది. ఈ కర్మాగారంలోని 10కి పైగా గదులు ఉన్నాయి. వాటిలో సుమారు 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రోజు సెలవు దినం అయినప్పటికీ, ఫ్యాక్టరీ ముందు భాగంలోని వరాండాలో బాణసంచా తయారీ, ముడి పదార్థాల నిర్వహణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ముడి పదార్థాలు ఒకదానికొకటి రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమిక సమాచారం. దీనితో క్షణాల వ్యవధిలోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వేగంగా వ్యాపించి భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటనలో అక్కడికక్కడే 22 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్ర గాయాలతో విరుదునగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా, ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, సహాయక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

**ఇంతకు ముందు కూడా!**

కొన్ని రోజుల క్రితమే విరుదునగర్ సమీపంలోని వెంబకోట్టై ప్రాంతంలో జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురు మరణించారు. మళ్లీ అదే జిల్లాలో ఇంత భారీ స్థాయిలో ప్రాణనష్టం జరగడం స్థానిక ప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతిని, భయాందోళనలను కలిగిస్తోంది.

# ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు



దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు ప్రమాదాలకు కేంద్రాలుగా మారకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాలనాపరమైన నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లోపాలు ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా జాతీయ రహదారులపై భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌పై పూర్తిగా నిషేధం విధిస్తూ కఠిన ఆదేశాలు ఇచ్చింది. 2025 నవంబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్‌లోని ఫలోడి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను పరిశీలించిన అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించింది. దేశంలో మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, మొత్తం రోడ్డు ప్రమాద మరణాల్లో దాదాపు 30 శాతం వాటిపైనే జరుగుతున్నాయని సుప్రీంకోర్టు గమనించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. నివారించగల కారణాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవడం రాష్ట్ర వ్యవస్థ వైఫల్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాకుండా, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. మానవ ప్రాణాల రక్షణ కంటే ఆర్థిక లేదా పరిపాలనా పరిమితులు ముఖ్యమవ్వవని తేల్చిచెప్పింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ రహదారుల క్యారేజ్‌వే, పేవ్డ్ షోల్డర్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నిలపకూడదు. కేవలం ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ బేలు, లే-బైలు లేదా రహదారి పక్కన ఏర్పాటు చేసిన సదుపాయాల వద్ద మాత్రమే వాహనాలను నిలపాలి. ఈ నిబంధనల అమలుకు అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) వినియోగించాలి. రియల్‌టైమ్ అలర్ట్‌లు, జీపీఎస్ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలు, ఈ- చలాన్ల ద్వారా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారుల రైట్ ఆఫ్ వే పరిధిలో కొత్తగా దాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలు నిర్మించడం తక్షణమే నిషేధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణాలను 60 రోజుల్లోపు తొలగించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేసింది. హైవే భద్రతా జోన్లలో ఎలాంటి కొత్త లైసెన్సులు లేదా ఎన్‌ఓసీలు ఇవ్వాలంటే ముందుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లేదా పీడబ్ల్యూడీ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే జారీ చేసిన లైసెన్సులను 30 రోజుల్లోపు సమీక్షించాలని సూచించింది. ప్రతి జిల్లాలో జాతీయ రహదారులు ఉన్న చోట జిల్లా స్థాయిలో రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ, పీడబ్ల్యూడీ, స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండాలని పేర్కొంది. ఈ టాస్క్ ఫోర్స్ 15 రోజుల్లోపు ఏర్పాటై పనులు ప్రారంభించాలి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. సరైన లైటింగ్, స్పీడ్ డిటెక్టర్లు, సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. హైవే పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మార్గదర్శకాల అమలుపై కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల నుంచి సమాచా రం సేకరించి 75 రోజుల్లోపు సుప్రీంకోర్టుకు నివేదిక సమ ర్పించాలని ఆదేశించింది. అవసరమైతే సంబంధిత సంస్థలు పరస్పరం సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవా లని సూచించింది. మొత్తంగా, రోడ్డు భద్రతను రాజ్యాంగ బద్ధమైన బాధ్యతగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎక్కడైనా రహదారులపై నిర్లక్ష్యం వల్ల ప్రాణనష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

పార్లమెంట్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లు- 2026 ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే శిక్షిస్తారని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదాన్ని అడ్డుకుందని మండిపడ్డారు. పార్లమెంట్‌లోనూ, రాష్ట్ర అసెంబ్లీలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ బిల్లును టీఎంసీ మహిళా సాధికారతకు వ్యతిరేకమనే కారణంతో అడ్డుకుందని దుయ్యబట్టారు. బంగాల్‌లోని బిష్ణుపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "పార్లమెంట్‌లో టీఎంసీ మహిళలకు ఏ విధంగా ద్రోహం చేసిందో మనం చూశాం. మహిళా సాధికారతకు వ్యతిరేకం కాబట్టే రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ఆమోదాన్ని అడ్డుకునేందుకు టీఎంసీ కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నింది. బీజేపీ గుర్తింపు అనేది మహిళా సాధికారతతోనూ, వారి భద్రత, రక్షణతోనూ ముడిపడి ఉంది. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు బీజేపీపై తమ ఆశీస్సులను కురిపిస్తున్నారు. ఒక అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో మహిళల పాత్ర విస్తృతం కావాలని, రాజకీయాల్లోకి మరింత మంది నారీమణులు రావాలని మేము కోరుకుంటున్నాం. కానీ రాష్ట్రంలోని సోదరీమణులకు, కుమార్తెలకు టీఎంసీ ఏ విధంగా ద్రోహం చేసిందో బంగాల్ ప్రజలు మరోసారి చూశారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని అధికార పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. టీఎంసీకి మహిళా సాధికారత గానీ, నారీమణులకు రిజర్వేషన్లు గానీ వద్దు" అని మోదీ పేర్కొన్నారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం నిరాకరిస్తూ టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోందని, కానీ మహిళా సాధికారతను మాత్రం వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. అలాగే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో టీఎంసీ నిమ్నగ్నమైందని, అది రాజ్యాంగ స్ఫూర్తి గొంతునొక్కడమేనని విమర్శించారు. టీఎంసీ సర్కార్ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించిందని దుయ్యబట్టారు. గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికార టీఎంసీకి చెందిన గూండాలు, సిండికేట్‌లకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు (ఏప్రిల్ 29లోపు) పోలీసుల ఎదుట లొంగిపోవడానికి వారికి ఒక చివరి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు.

**'టీఎంసీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీలు'**

"గిరిజన వ్యతిరేక పార్టీ టీఎంసీ. ప్రపంచమంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గౌరవిస్తోంది. కానీ గిరిజన వ్యతిరేక వైఖరి కలిగిన టీఎంసీ ఆమెను అవమానిస్తోంది. బంగాల్‌కు రాష్ట్రపతి వచ్చినప్పుడు, టీఎంసీ ఆమెను ఏ విధంగా అవమానించిందో దేశమంతా చూసింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానాన్ని బంగాల్ సోదరీమణులు ఎప్పటికీ మర్చిపోరు. టీఎంసీ, కాంగ్రెస్ రెండూ గిరిజన వ్యతిరేక పార్టీలే. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీ ముర్ముకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాయి. మరికొద్ది రోజుల్లో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు టీఎంసీని అంతం చేస్తారు. ఈ వాతావరణం, ఉత్సాహం, ప్రేమ నిర్మమ్ సర్కార్ (క్రూరమైన ప్రభుత్వం) పట్ల ప్రజలకు ఉన్న ఆగ్రహానికి ప్రతీక" అని మోదీ తెలిపారు. బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత రేషన్‌తో పాటు మాతృ శక్తి భరోసా కార్డు ద్వారా ఏటా రూ. 36,000 ఆర్థిక సహాయం అందిస్తామని మోదీ తెలిపారు. మహిళలకు ఇళ్లు కట్టుకోవడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ. 1.5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. మహిళల భద్రత, అభివృద్ధే బీజేపీకి అత్యంత ప్రాధాన్య అంశాలని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన అసోం, త్రిపుర, ఒడిశా, బిహార్‌లలోని బీజేపీ ప్రభుత్వాల పాలనలో మహిళలు పొందుతున్న ప్రయోజనాలను టీఎంసీ ప్రభుత్వ అవినీతి కారణంగా బంగాల్ మహిళలు పొందడం లేదన్నారు. బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు అందే ఉచిత రేషన్‌ను దొంగిలించే సాహసం ఎవరూ చేయలేరని పేర్కొన్నారు. ఈ బంగాల్ ఎన్నికలు సరికొత్త చరిత్రను సృష్టించబోతున్నాయని స్పష్టం చేశారు. టీఎంసీ భయయుగం ముగియబోతోందన్నారు. బీజేపీ విశ్వాసయుగం ప్రారంభం కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



**న్యూఢిల్లీ:** హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై దాడి తర్వాత ఇరాన్‌ను భారత్ హెచ్చరించింది. ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసింది. శనివారం హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకాదళం కాల్పులు జరిపిన రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ కాల్పుల ఘటనలో నౌకల్లోని క్యాబిన్ అద్దాలు పగిలినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. భారతీయ నౌకలు, నావికుల భద్రతను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలోని ఇరాన్ రాయబారిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పిలిపించింది. హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరుపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌కు వచ్చే నౌకలకు సురక్షిత ప్రయాణాన్ని త్వరగా పునఃప్రారంభించాలని ఇరాన్ రాయబారిని కోరింది. భారత్ ఆందోళనలను తమ దేశానికి తెలియజేస్తానని ఇరాన్ రాయబారి హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు భారత నౌకలపై కాల్పుల సంఘటనను ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి తేలికగా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు తెలియవని ఏఎన్‌ఐకు చెప్పారు. 'ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. మీరు ప్రస్తావించిన ఈ సంఘటన గురించి నాకు ఏమీ తెలియదు. అంతా సర్దుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమవుతుందని మేం ఆశిస్తున్నాం' అని ఇలాహి అన్నారు.

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



తమ అణు కార్యక్రమం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ హక్కులను కాలరాయడానికి నువ్వెవరు అని ట్రంప్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇరాన్ తన అణు హక్కులను ఉపయోగించకూడదని ట్రంప్ అంటున్నారని, కానీ ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదని ఎద్దేవా చేశారు. ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..? అని పెజెష్కియన్ నిలదీశారు. ఈ వ్యాఖ్యలను ఆదివారం ఇరానియన్ స్టూడెంట్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించగా.. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రచురించింది. ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదని పెజెష్కియాన్ స్పష్టంచేశారు. అమెరికా చర్యలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. కాగా తాత్కాలిక కాల్పుల విరమణ బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో పెజెష్కియన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమ అణు హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని ఇరాన్ తేల్చిచెబుతోంది. మరోవైపు వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య అణు ఒప్పందం సహా పలు అంశాలపై రేపు మరో దఫా చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అయితే ఈ చర్చలవల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా అంతరాలు ఉన్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ శనివారం రాత్రి తెలిపారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకలో సందడి చేసిన అశ్వారావుపేట బీఆర్ఎస్ నాయకులు





**అశ్వారావుపేట (అక్షరరేఖ)ఏప్రిల్ 19** కాసాని నాగశేషా పద్మ చంద్రమోహన్ దంపతులు, డా. ఉదయజ్యోతి ప్రసాద్ దంపతుల ఆశీస్సులు ప్రతి ఇంటి ఆనందంలో భాగస్వాములు అవుతూ ప్రజలకు చేరువవుతున్న నాయకులు అశ్వారావుపేట ప్రాంత ప్రజల ఆహ్వానం వస్తే ఎంత బిజీగా ఉన్నా సమయం కేటాయించి ప్రతి శుభకార్యానికి హాజరవుతున్న బీఆర్ఎస్ నాయకులు మరోసారి తమ ప్రజానురాగాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ కీలక నాయకురాలు కాసాని నాగశేష పద్మ చంద్రమోహన్ దంపతులు, 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి ప్రసాద్ దంపతులతో కలిసి గుమ్మడివల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు షేక్ నాజర్ మనవరాలు అనీషా ఓణీల వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి నిండుమనసుతో ఆశీర్వదించిన నాయకులు, నూతన వస్త్రాలను కానుకగా అందజేసి కుటుంబ సభ్యులకు శు ఆప్యాయంగా పలకరించి ఆనందాన్ని పంచుకున్నారు. వీరితో పాటు గుమ్మడివల్లి బీఆర్ఎస్ మండల నాయకులు పుట్ట సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు షేక్ అమీర్, 10వ వార్డు సభ్యుడు శెట్టిపల్లి కృష్ణారెడ్డి, గారపాటి పుల్లారావు, ఎంపీటీసీ వల్లేపు తిరుపతిరావు, పదిలం బుజ్జి, మోటూరి మోహన్, కే. నవీన్, జీవనరావు తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు టీం కాసాని సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి సంతోషంలో భాగస్వాములు అవుతూ, ప్రజల పిలుపుకు ఎప్పుడూ ముందుండే ఈ నాయకులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# జగిత్యాలలో ఘనంగా హిందు సమ్మేళనం





**జగిత్యాల, ఏప్రిల్19, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలో గణేష్ నగర్ ఎల్ జి గార్డెన్స్,విద్యానగర్ రామాలయం వద్ద బస్తి హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ బస్తి హిందు సమ్మేళనం కార్యక్రమంలో హిందూ సమాజం యొక్కఐక్యతను,సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఎల్జీ గార్డెన్స్ లో జరిగిన హిందు సమ్మేళనము కార్యక్రమంలో భార్గవి కల్యాణి ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో పయనించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుంది అని భార్గవి కళ్యాణి స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి ఉన్నత గుణాలు పెంపొందుతాయని ఆమె వివరించారు.విద్యానగర్ రామాలయంలో జరిగిన బస్తి హిందు సమ్మేళనము లో డాక్టర్ శిల్పా దీదీ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శిల్పా దీది మాట్లాడుతూ సంస్కృతే మన జీవన నాడి హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు. ఈ బస్తి హిందు సమ్మేళనములలో పట్టణంలో ని హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్నిప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రపంచమంతా హిందుత్వం వైపు, భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో జగిత్యాల హిందూ సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయేలావిజయవంతమైందిఎల్జీ గార్డెన్స్ లో జరిగిన బస్తి హిందు సమ్మేళనం లో ప్రముఖ నృత్య దర్శకురాలు యమున వద్ద శిక్షణ పొందిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఆహు తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ గోవింద పల్లె బస్తి హిందూ సమ్మేళన అధ్యక్షుడు వంగల భాస్కరాచారి, ముఖ్యఅతిథి కొత్తకొండ శివానంద చార్య, వక్త భానుచందర్, మహిళా వక్తభార్గవి కళ్యాణి, కార్యదర్శి మా నాల కిషన్, అద్వైత శ్రీ చక్రపీఠం శ్రీ పాద లక్ష్మీ నరసింహ శాస్త్రి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పాల్గొన్నారు. బస్తీ ప్రజలతో ఎల్జీ గార్డెన్ ఫంక్షన్ హాల్ ,ఏడ్ల అంగడి రామాలయం ప్రాంతాలు కిక్కిరిసి పోయి హిందువుల ఐక్యతను చూపించాయి.చివరగా ఐక్యమత్యమే మహాబలమని, హిందూ సమాజం యొక్క శక్తిని చాటిచెప్పే ఇలాంటి సమ్మేళనాలు రాష్ట్ర స్థాయిలో జరిపి మరింత చైతన్యాన్ని నింపుతాయని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం ,నిర్వాకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానంతరం వచ్చిన వారందరికీ, అల్పాహారం, భోజనం నిర్వాకులు ఏర్పాటు చేశారు.

## జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, జర్నలిస్ట్ దేవోల్లా రాములు కు సన్మానం....



**కామారెడ్డి -ఏప్రిల్ 19.( అక్షర రేఖ న్యూస్):** కామారెడ్డి జిల్లా లో జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య శిబిరం లిమ్రా ఫంక్షన్ హాల్ లో శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జర్నలిస్టులకు సమాజానికి అద్దంలాంటి వారని, వారి కాలము ప్రజల గొంతుకకు మారి అన్యాయంపై పోరాడుతానురాని డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు, నిజాయితీతో ధైర్యంతో పనిచేసే జర్నలిస్టులు సమాజాన్ని ముందుకు నడిపిస్తారని ఈ నేపథ్యంలో శ్రీలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ శ్రావణ్ కుమార్ 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జర్నలిస్టుల బృందానికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జర్నలిస్టులకు ఘనంగా సన్మానం చేసి మెమొంటో అందజేశారు . జర్నలిస్టు దేవోల్లా రాములు ను ఘనంగా సన్మానించారు.ఈ ఉచిత వైద్య శిబిరం కామారెడ్డి ప్రాంతాలలో ఘనంగా జరిగింది.

## పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన



మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో నీ సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బాలికల వసతి గృహ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేను చదువుకునే సమయంలో నాకు అన్నం పెట్టి కడుపు నింపిన హాస్టల్ పెరిక హాస్టల్. సాహసం ఐక్యత మేధావులకు పెరిక కులం పెట్టింది పేరు. చిన్న కులమే అయినా సాహసానికి మారు పేరు. ఆడ పిల్లల హాస్టల్ మంచి ప్లేస్ లో కడుతున్నారు. ఇప్పుడు ఇలాంటివి చాలా అవసరం. చోదక శక్తిగా ఉండే కులం పెరిక కులం. హమ్ కిసీసే కమ్ నహీ అనేలా ఉండాలి. సాహసానికి త్యాగానికి ఐఖ్యతకు మారుపేరు పెరిక కులం. కానీ 2.3 లక్షల మంది పెరిక కులంలో ఉన్నారు అని కులగణనలో ప్రకటించారు. నా మొదటి బడ్జెట్ ను కూర్పు చేసింది అల్లం నారాయణ, గటిక విజయ్ కుమార్. మంచి ప్లేస్ లో హాస్టల్ కడుతున్నారు. ఇప్పుడు మగ పిల్లల కంటే ఎక్కువ ఆడపిల్లలు చదువుతున్నారు. ఒకప్పుడు మగ పిల్లలకోసం తాపత్రయం పడేవారు కానీ ఈరోజు ఆడపిల్లలు పుట్టాలని కోరుకుంటున్నారు. బాలికల హాస్టల్ మంచి సంస్కృతి సంప్రదాయాలు అందిస్తూ ఆడపిల్లల చదువుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను.పెరిక కులం చోదక శక్తి ఉన్న కులం.ఎవరికీ తక్కువ కాదు హమ్ కిసీసే కమ్ నహీ అన్నట్టు ఉండాలి. మిమ్ముల్ని చూసి సమాజం గర్వపడాలి మిగతా కులాల వారు ధైర్యం తెచ్చుకోవాలి. నేను మీ కుటుంబంలో ఒక సభ్యుని ఎంపీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ లో పెరిక వారు 99 శాతం మంది ఓటు వేశారు. ఎంతో మందితో ఓటు వేయించారు. పిలిస్తే పలికే బిడ్డగా ఉంటాను. ఎక్కడ ఏ అవసరం ఉన్నా ముందు ఉంటాను. ఈ కులం ఇంకా గొప్పగా ఎదగాలి. రాజకీయంగా ఎదిగి సమాజంలో గొప్ప పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను.

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘనసన్మానం

దళిత రత్న అవార్డు అందుకున్న: కోండ్ర లింగుస్వామి



**తరిగోప్పుల(అక్షర రేఖ) ఏప్రిల్:19** తరిగోప్పుల మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కోండ్ర లింగుస్వామికి దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, తెలంగాణలో దళిత వర్గాల అభ్యున్నతి, సామాజిక సేవ మరియు ఉద్యమాలలో కృషి చేసిన తెలంగాణ మాలి దశ ఉద్యమ కారుడు,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కొండ్ర లింగస్వామి(జానీ), అనుముల వీర,కళాకారుడు బైలిక మహేందర్ లకు చిల్కానగర్ మాల సంగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీలతలు వీర,మహేందర్,జానీ మాట్లాడుతూ మాల సంఘం సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతూ మాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన దళిత సంఘ నాయకులు బిట్ల వెంకటేష్ అన్న గారికి,మాస శేఖర్ గారికి,నీరుడు అంజాన్ కుమార్ గారలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.మాల సంఘం అభివృద్ధికై ఎల్లా వేళల మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మాస శేఖర్, మంచినీళ్ల శ్రీనివాస్, దేవి పురుషోత్తం,కొంగర రామ చంద్రం, బెజ్జం రవి,పొడిశెట్టి కృష్ణ,కొమ్ము రాజశేఖర్, మాస దామోదర్, శ్రీనివాస్, పడిగం రాంనర్సయ్య, సాయి, అర్జున్,కేశవులు తదితరులు పాల్గొన్నారు..

## ఆయాలకు వేతనాలు అందజేసిన కౌన్సిలర్ బాలు గారి మాధవి శ్రీనివాస్

ఫార్మా పరిశ్రమ యాజమాన్య సహకారంతో వేతనాలు అందజేత



**గడ్డపోతారం ఏప్రిల్ 19( అక్షర రేఖ న్యూస్)**గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చెట్ల పోతారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు లీ ఫార్మా పరిశ్రమ సహకారంతో వేతనాలను శనివారం ఇద్దరూ ఆయాలకు ఒకటో వార్డు కౌన్సిలర్ బాలు గారి మాధవి శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... లీ ఫార్మా పరిశ్రమ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఇద్దరు ఆయాలకు ప్రతినెల వేతనాలను అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు బాలకృష్ణ మధు లక్ష్మణ్ ఉపాధ్యాయులు ఆయాలు పాల్గొన్నారు

## అశ్వారావుపేట(అక్షరరేఖ )ఏప్రిల్ 19లిఅశ్వరావుపేటలో మరో ఉద్యాన కళాశాలలి.....




మంత్రి తుమ్మల ఆదేశాలతో ఏర్పాటు కానున్న కళాశాల. అశ్వరావుపేట లో మరో ఉద్యాన కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి కీలక ఆదేశాలు సూచనలతో ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైనది రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్, సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాలో ఈ ఉద్యాన కళాశాలలో ఇప్పటికే ఉన్నాయి. ఉద్యాన పంటలకు అనువైన జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఈ సాగు విస్తీర్ణాన్ని పెంచే ఉద్దేశంలో ఉన్న మంత్రి తుమ్మల అశ్వరావుపేటలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ ఉద్యాన కళాశాలను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఆచార్య జయశంకర్ వ్యవసాయ, కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ అధికారులను అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అధికారులు కలిసి ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటు పై చర్చించారు. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి అశ్వరావుపేటలో మరో ఉద్యాన కళాశాల ఏర్పాటు కానుంది.

## విదియ సందర్బంలో సూర్య భగవానుని ప్రత్యేకపల్లకి సేవ.

భక్తుల చే స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ



ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

**జగిత్యాల, ఏప్రిల్19, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణములోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధనవంతరి ఆలయంలో 2026 ఏప్రిల్ 19 ఆదివారం (భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం విదియపర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూర్య భగవానుని విశిష్టతని ఆలయ అర్చకులు శ్రీహరి వివరిస్తు ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,యుష్మానుభవంవిజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. విదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు తదనంతరం విచ్చేసినటు వంటి భక్తులకు ఉచిత ఆరోగ్య అమృత నిర్గుండి కశాయం వితరణ చేసారు తదుపరి భక్తులచే సూర్య భగవాన్ కు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్వోడ్నాల శ్రీనివాస్ సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి స్వాతి,ఎలిమెళ్ల సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, రవి, అందె శ్రీనివాస్, మాధవి, నరేష్, మమత,అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధఆశ్రమం లో అల్పాహార వితరణ

**జగిత్యాల, ఏప్రిల్19, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని శ్రీ శివ గాయత్రీ ఆశ్రమం లోని వృద్దులకు ఉదయం శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 19 ఆదివారం రోజున అల్పాహారాన్ని వావిలాల శేఖర్, ఓజ్జల రమేష్ చందర్ సౌజన్యంతో అందించారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ సమితి అధ్యక్షులు శ్రీ యాంసాని శ్రీనివాస్ సారధ్యంలో ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ పల్లెర్ల లవ్ కుమార్ పర్యవేక్షణలో అల్పాహార వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ నరేష్, కోశాధికారి గంప రాజేష్, ఉపాధ్యక్షులు జిల్లా ప్రకాష్, దొంతుల రాములు, కోటగిరి రవీందర్, ఎలిమిల్లి సత్తయ్య, బొడ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతి ఉత్సవాలకు గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**గుమ్మడిదల ఏ ప్రిల్ 19 (అక్షర రేఖ న్యూస్)** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం (బొంతపల్లి) శ్రీ వీరభద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఈనెల 20న నిర్వహించనున్న మహాత్మ బసవేశ్వర 893వ జయంతి ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని నిర్వాహకులు కోరారు. ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం కృషి చేసిన మహాత్మ

# ప్రధాన డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభం

ప్రజలు సహకారం అందించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యకు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యను శనివారం ఆ సమస్య పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,వార్డు కౌన్సిలర్లు కట్టా కృష్ణార్జునరావు స్వరూప రాణి,మాదినేని సునీత ప్రసాద్, మున్సిపల్ శానిటేషన్ అధికారి వీరన్న తో కలిసి ఠాగూర్ విద్యాలయం సమీపంలోని ప్రధాన డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ వైరాలో ప్రధానమైన డ్రైనేజీ ఇది,ఈ డ్రైనేజీకి మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,5,6,9,12,13,14, వార్డులలో నీరు ప్రధానంగా ఈ డ్రైనేజీ నుంచే వెళ్లి సోమవారం నల్లచెరువు వద్ద ఉన్న వాగులో కలవడం జరుగుతూ ఉంది ,గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన డ్రైనేజీ ఆక్రమణకు గురి కావడంతో పాటు పూర్తిగా పిచ్చి మొక్కలతో నీరు పోవడానికి అనుకూలంగా లేకుండా ఉన్నదని ,ఈ సమస్యను పరిష్కరించాలని ఒక దృఢ సంకల్పంతో కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు మేజర్ డ్రైనేజి పూడిక తీసి ,ఆక్రముల నుంచి కాపాడి వర్షాలు కురిసినప్పుడు వైరాలోని వర్షపు 12 ,6 వార్డులలో నీరు ప్రవహించకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఒక ఆలోచనతో ప్రధాన డ్రైనేజీ లో పూడికతీత పనులను ప్రారంభించడం జరిగింది, ప్రజలు కూడా ఈ పనులకు సహకరించి మునిసిపాలిటీలో ప్రధాన డ్రైనేజీ వల్ల ప్రజలకు వర్షాలు వచ్చినప్పుడు వరద ప్రభావం తలగకుండా ఉండాలని ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు .త్వరలోనే ఈ డ్రైనేజి ను పూర్తిస్థాయిలో వాడకలోకి తీసుకురావడం జరుగుతుంది ,అదేవిధంగా వరసిద్ధి వినాయకుడి గుడి వద్ద నుండి ఠాగూర్ విద్యాలయం వద్ద వరకు ఉన్న మేజర్ డ్రైనేజీ ని కూడా పూర్తిస్థాయిలో వాడకలోకు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మాదినేని దుర్గాప్రసాద్ ,లగడపాటి ప్రభాకర్ రావు, మున్సిపల్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ఘన హిందూ సమ్మేళనం







హిందుత్వమే భారతానికి బలం

గడప లోపల కులం గడప దాటితో హిందువులం

హిందూ సమ్మేళన అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్

**తరిగొప్పుల (అక్షర రేఖ)ఏప్రిల్:19** తరిగొప్పుల మండల కేంద్రం శ్రీ రాజరాజేశ్వర కాన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్తలు రమేష్ గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్న వేళ, దానికి ప్రధాన కారణం హిందుత్వమే అని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలంటే ప్రతి ఒక్కరూ ఆచార వ్యవహారాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే హిందూ సమ్మేళనం అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ, దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమగ్రంగా దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలంటే హిందువుల ఐక్యత ఎంతో అవసరం. హిందూ ఐక్యతే దేశ శక్తి, సంస్కృతి పరిరక్షణే మన బాధ్యత" అని హైలెట్ చేశారు. ఇదే సందర్భంగా ప్రముఖ వక్తలు రమేష్ గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణిని శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. హిందూ సమాజంలో గౌరవభావం, ఏకత్వం, స్వధర్మం పట్ల అంకితభావం, సేవాగుణం వంటి విలువలను పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది ఈ కార్యక్రమం లో మండల హిందువులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు

## మల్లెల కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మల్లెల కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించి వారి పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్బంగా వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గుర్రం రాకేష్ రెడ్డి, మల్లేష్, భద్రా చారీ తదితరులు పల్గిన్నారు

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలి..



**పాల్వంచ- ఏప్రిల్ 19( అక్షర రేఖ న్యూస్:)** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో డ్వాక మహిళ సమైక్య.ఐకెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు, ఈరోజు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ సూచనల మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు. ప్రభుత్వం వరి ధాన్యమునకు క్వింటాలు కు రూ. 2389 మద్దతు ధర కల్పిస్తుందని దళారులను నమ్మి ధాన్యమును విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు నేరుగా వరి ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక ఐకెపి మహిళా సంఘ సభ్యులు క్లస్టర్ సిసి రవిగౌడ్ మహిళా సంఘంఅధ్యక్షురాలు తైరంచ సౌజన్య, పాత పద్మ,ఎంకోల్ల మంజుల ముగ్గురు వివో ఏలు కళ్యాణి,హరిత, విజయ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, పిసిసి కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ముత్తయ్య గారి గోపాల్ రెడ్డి, కిషన్ వ్యవసాయ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గంగారెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, సాకలి గంగయ్య, మల్లెపూల శ్రీకాంత్ గౌడ్ రాజిరెడ్డి, కొనాల్ల గోపాల్ , బట్టింకి రాజారాం,బట్ట లక్ష్మీ నర్సు (లడ్డు ) బట్ట నరేష్,బట్ట ప్రశాంత్, సగ్గడి శివయ్య, ఏశీకొల్ల బాల్నర్స్, తగిరించా రాజిరెడ్డి, సాయి రెడ్డి, జనాపాల సురేష్ ,రైతులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## మేడారం శాశ్వత అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం హరిత హోటల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడా చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించి, ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి సంబంధిత అధికారులకు సూచించారు. మీడియా సమావేశం: స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మీడియా సమావేశలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే మంత్రి సీతక్క ప్రభుత్వం తరుపున ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మండలంలోని నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహంను ప్రారంభించారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం

--జిల్లా విద్యాధికారి రాముని సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్



**జగిత్యాల, ఏప్రిల్19, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణము లోని మౌంట్ కార్మెల్ హై స్కూల్ ధరూర్ లో ఈఏప్రిల్ నెల 1 నుండి 19 వరకు 19 రోజులు పదవ తరగతి మూల్యాంకనం జరిగగా ఈ మూల్యాంకనంలో 1,35,621 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం చేశారు . ఈ మూల్యాంకనానికి 7 మంది అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు గాను 385 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్ లుగాను 65 మంది చీఫ్ ఎగ్జామినర్లుగాను 130 మంది స్పెషల్ అసిస్టెంట్లుగాను పనిచేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు క్యాంప్ ఆఫీసర్ కె రాముని మరియు డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ చంద్రకళ ని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పి ఆర్ టి యు టి ఎస్ )జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర నాయకులు రామస్వామి సురేందర్ రాజేందర్ విజయరావు శివ కళ్యాణ్ రాజేష్ పద్మ నాగరాణి శ్రీమతి స్వాతి అర్చన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ స్పాట్ వాల్యుయేషన్ విజయవంతం చేసినందుకుఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.


## మృతుల కుటుంబాలకు గోవర్ధన్ రెడ్డి భరోసా

-బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**గుమ్మడిదల మండలం ఏప్రిల్ 19 (అక్షర రేఖ న్యూస్)**గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నాగమణి, ఆలకుంట ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, శ్రీనివాస్, దయానంద్, తలారి దయానంద్, రవి, లక్ష్మణ్, రాజు, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొని మృతుల కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు.ద

## ధాన్యం కల్లశీలోనే యువరైతు మృతి



**పాల్వంచ ఏప్రిల్ 19. ( అక్షర రేఖ న్యూస్:)** కామారెడ్డి జిల్లా పల్వంచ లో యువ రైతు చాకలి మల్లయ్య పొలశీ కోసి వడ్లు అరపోసి నిన్న, వడ్లు నేర్పుతు వడ దెబ్బ తాకి ఆకస్మికంగా అక్కడి అక్కడికె వడ్ల కుప్ప వద్ద మరణించడం జరిగింది. భానుడి ప్రతాపానికి ప్రజల పిట్టల రాలిపోతున్నారు. దయచేసి 10 గంటల వరకే ఇంటి వద్దకు వచ్చి చేరుకోగలరని తెలిపారు.ప్రభుత్వం రైతు ను ఆదుకోవాలని గ్రామ సర్పంచి కుచని శేఖర్,ప్రజలు కోరుకుంటురు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి..



లివెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని

ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మార్క్ ఫెడ్ సౌజన్యంతో,పిఎసిఎస్ అధ్వర్యంలో మొక్కజొన్నను కోనుగోలు చేస్తోందన్నారు..మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 నిర్ణయించిందన్నారు..రైతులంతా కోనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. మొక్కజొన్న పంట కోసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.. దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు.. కోనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,వెంకటాపురం

# ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్య సేవలు

**అందరికీ అందుబాటులో ఖమ్మం కేజీహెచ్ ఆసుపత్రి సేవలు**

**ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్, తుంబురు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు**

**భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు నగర ప్రముఖులు**





**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్యశాల ఆదివారం ప్రారంభమైంది. జీవనశైలి మార్పుల వల్ల వస్తున్న అనేక రకాల గ్యాస్ట్రిక్ సమస్యలకు ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పించడంతోపాటు అధునాతన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, దాన్లో భాగంగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం నాడు ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తుంబూరు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించడం చాలా సాహసోపేతం అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, డైరెక్టర్ అడ్మిన్ అరుణ గోగిరెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్ స్వాతి రెడ్డి పరుపాటి లను పలువురు వైద్య ప్రముఖులు, రాజకీయ వ్యాపార వాణిజ్య ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ వంతు ఆధునిక వైద్యశాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన కేజీహెచ్ వైద్య బృందాన్ని అభినందించారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల అవసరం ఖమ్మం నగరానికి మరింతగా ఉందని అన్నారు. కేజీహెచ్ ప్రారంభంతో కొంతవరకు ఈ లోటు భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్య అతిథి తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనేకమంది గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతూ సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ కు సమీపంలో గత 50 ఏళ్లుగా అనేకమంది వైద్యులు సేవలందించిన భవనంలో నూతనంగా కేజీహెచ్ ఆసుపత్రిని ప్రారంభించడం వల్ల మరింతమంది ప్రజలకు గ్యాస్ట్రిక్ వైద్యం సమీపంలోకి వచ్చినట్లు అయిందన్నారు. అభినందనల వెల్లువ.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జివి) డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, డాక్టర్ విష్ణుప్రియ లను పలువురు రాజకీయ వ్యాపార వాణిజ్య వైద్య సామాజిక ప్రముఖులు కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, నగరంలోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ శ్రీరామ్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మందడపు సుజాత రెడ్డి, కార్యదర్శి నున్న రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సంతోష్, ఈసీ సభ్యులు కోట వెంకటరెడ్డి, స్నేహ దయాగ్నస్టిక్స్ అధినేత గొట్టిముక్కల నర్సిరెడ్డి, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శేష ప్రసాద్, ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ తెలంగాణ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్నర్ మోటమర్రి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర నాయకులు గౌని హనుమంతరావులు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యుల అభినందనల వెల్లువ.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలోని పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గుర్నాధరావు, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ ఆర్తో సర్జన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, పలమనాలజిస్ట్ డాక్టర్ గోపగాని సురేందర్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ పెద్దిరెడ్డి సుదీంధర్ రెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్ పాపారావులతో పాటు ఇంకా పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. పలువడరు రాజకీయ ప్రముఖుల అభినందనలు.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షులు దీపక్ చౌదరి, కార్యదర్శి వడ్డెబోయిన శ్రీనివాసరావులతో పాటు సేవా భారతి నుంచి నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గెల్లా సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుంచి అశోక్, జర్నలిస్టు సంఘాల నుంచి నాయకులు ఆకుతోట ఆదినారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలు రంగాల ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# జర్నలిస్ట్ ఆరోగ్య శిబిరం విజయవంతం జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి ప్రముఖ డాక్టర్ శ్రవణ్ కుమార్

**100 మంది జర్నలిస్టులకు వైద్య పరీక్షలు**

**ఉచితంగా మందుల పంపిణీ.....**




**కామారెడ్డి జిల్లా (అక్షర రేఖ న్యూస్) ఏప్రిల్ 19.** ఆదివారం జిల్లా కేంద్రంలోని లిమ్రా ఫంక్షన్ హాల్ లో శ్రీ లక్ష్మి హాస్పిటల్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా జర్నలిస్టు ల మెగా హెల్త్ క్యాంప్ లో పట్టణంలోని శ్రీ లక్ష్మి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నా వంతు వైద్యం ద్వారా సహకారం ఎల్లవేళల అందిస్తామన్నారు.జర్నలిస్టులు తమ వృత్తిలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రస్తుతం వేసవికాలంలో వడదెబ్బ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్యం బాగుంటేనే వార్తల సేకరణకు సాధ్యమవుతుందని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం పట్ల జర్నలిస్టుల సంఘ నాయకులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. జర్నలిస్టులు పని ఒత్తిడి తో ఉన్న జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ జర్నలిస్టుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి తన వంతు సహకారంగా ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను ఇవ్వడం హర్షనీయమన్నారు. వైద్యులకు అన్నివేళలా అండదండలుగా ఉంటూ తమ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మాట్లాడుతూ జర్నలిస్టులు పని భారంతో తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ముఖ్య నాయకులకు కామారెడ్డి లో జర్నలిస్టుల ఇండ్ల విషయమై కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నదని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ద్వారా ఇండ్ల స్థలాలవిషయమై దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమందికి ఇవ్వడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ షబ్బీర్ అలీ సహకారంతో పట్టణ జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందించడంతోపాటు ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అదేవిధంగాకృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంఘ నాయకులు అందరు కలిసి సమిష్టిగా ప్రభుత్వ నుంచి ఇళ్ల స్థలాలు పొందేందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్,ఎలక్ట్రానిక్ మీడియా శ్రీనివాస్ లు కార్యక్రమంలోఎన్ యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్, టిడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్, కృష్ణ ఉర్దూ దినపత్రిక సియాసాత్ జావిద్ అలీ, సీనియర్ జర్నలిస్ట్ అరిమిశెట్టి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సత్యం, కోయల్కర్ కన్నయ్య లక్క పత్ని గంగాధర్, జర్నలిస్టు నాయకులు నక్క సిద్ధిరాములు, గర్దాస్ శేఖర్,సడక్ సునీల్ ,ఇంజమూరి వెంకటేశ్వర్లు, ముసర్ల శ్రీనివాసరెడ్డి, సంఘ రాజు ముదాం వెంకటేశ్వర్లుముదాం శంకర్, దేవోల్లా రాములు, అబ్రబోయిన శ్రీనివాస్ వేల్పుగొండ రాజు, రమణ,దిశ రాజు, సురేష్, గోవర్ధన్, కౌసర్ శ్రీకాంత్ రెడ్డి, మజీద్ కౌసర్ అలీ అన్వర్ హరీష్, ఇంజమూరు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం హాజరైన సీనియర్ జర్నలిస్టులను డాక్టర్ శ్రావణ్ కుమార్ శాలువ కప్పి మెమెంటో తో సన్మానించారు. జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందించినందుకు శ్రీ లక్ష్మి హాస్పిటల్,డాక్టర్ శ్రావణ్ కుమార్ ను శాలువా కప్పి మెమంటోతో సన్మానం చేశారు.

## పమ్మి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఏప్రిల్ 19** మ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ రైతు నష్టపోవద్దనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది.. తక్కువ ధరకు అమ్ముకొని దళారి చేతిలో రైతు మోసపోకుండా అండగా ఉండాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.. గతంలో 5 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు ఉంటే ఇప్పుడు వాటిని 10 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాము, ఇంకా మరో 5 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచబోతున్నాం.. ప్రభుత్వ అవసరాలకే కాదు రైతుల అవసరాల కోసం గోదాముల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.. రైతులు కూడా ఆలోచించాలి గతంలో కంటే పంట అధికంగా పండుతుంది..రైతులు ఆందోళన చెందవద్దు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేది రైతుకు మేలు చేయడానికే..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,పమ్మి సర్పంచ్ వడ్డె మాధవరావు, పసుపులేటి దేవేందర్,ఉప సర్పంచ్ రాజేష్,మేడేపల్లి సోసైటీ మాజీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,రాఘవ, రాయభారపు మహేష్,హనుమంతురావు,చిన్నపోంగు శివ తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణకు చేయూతగా వాసవి ఆలయానికి స్టీల్ సామగ్రి విరాళం




**రాయికల్ ఏప్రిల్ 19: అక్షర రేఖ న్యూస్** రాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు ఇటిక్యాల వాస్తవ్యులు, కీర్తిశేషులు చౌడారపు భూమయ్య కిష్టుబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు. దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు , 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1 బీరువాను సమర్పించారు.ఈ సందర్భంగా చౌడారపు రాజుగంగాభవాని, చౌడారపు శ్రీధర్అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్శ్వేత, చౌడారపు కిరణ్పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానానికి పోరాడాలి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అర్బన్ ఏప్రిల్ 19** మేడే స్ఫూర్తితో కార్మికులు హక్కుగా పొందిన ఎనిమిది గంటల పని విధానానికి పోరాడాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో 141వ మేడే గోడ ప్రతులను ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్తో కలిసి శింగు నర్సింహారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శింగు నర్సింహారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల హననం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా కార్మిక హక్కులు కనుమరుగవుతున్నాయన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిన తర్వాత కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. కార్మికులకు హక్కులుగా ఏ చట్టాన్ని కూడా ఏ ప్రభుత్వం దయతో, ఇష్టంతో చేయలేదని ఆ చట్టాలన్ని తమ రక్తాన్ని చిందించి కార్మికులు పోరాడి సాధించుకున్నారన్నారు. అటువంటి చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకు రావాల్సిన -అవసరం ఏమిటని ప్రశ్నించారు. నిజంగా మోడీకి కార్మికులపై ప్రేమ ఉంటే వారి సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కానీ కార్మికుల హక్కులను కాలరాస్తూ యాజమాన్యానికి అనుగుణంగా ఉండే లేబర్ కోడ్లను తీసుకు వచ్చారన్నారు. మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో కార్మికుల కోసం ఖర్చు చేసింది ఏమి లేదని కానీ కార్పొరేటర్ శక్తులకు లక్షల కోట్ల -రుణాలను మాఫీ చేశారన్నారు. ఎంపి జీతాలు పెంచిన నరేంద్ర మోడీ కార్మికుల కనీస వేతనం రోజుకు రూ. 70లకు కుదించడం దారుణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికుల ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన మహత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కూడా మోడీ సీత కన్ను వేశారని దానిని నిర్వీర్యం చేసేందుకు ప్రతి యేటా నిధులు తగ్గిస్తూ పని దినాలను తగ్గించారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా రవాణా రంగంలోని కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని నెల వారి కిస్తీలు కట్టలేక, వేరే పని చేసుకోలేక రవాణా రంగంలోని కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసంఘటిత రంగమే కాకుండా సంఘటిత రంగంలోని కార్మికులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా -అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, మహిళా -సమాఖ్య నాయకురాలు పోటు కళావతి, ఉపాధ్యక్షులు ఎండి జాకీరుద్దీన్, కోశాధికారి షేక్ ఇబ్రహీం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం

**గడప లోపల కులం- గడప దాటితే హిందువులం**









**జిన్నారం మండలం ఏప్రిల్ 18 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఎస్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా దంపతులు గణపతి హోమం లో పాల్గొనడం జరిగింది తర్వాత జ్యోతి ప్రజ్వలన నిర్వహించి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విశిష్ట అతిథులు శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పిఠాధిపతి నారాయణఖేడ్ శ్రీ జల్లిపల్లి బ్రహ్మం సుందర చైతన్య స్వామి అనుచరులు శ్రీ బొల్లి నర్సింలు మెదక్ విభాగ్ సేవ కార్యవాహ మహిళ వక్త మల్లయ్య గారి శ్రీదేవి నరసింహులు ప్రముఖ ఆధ్యాత్మికవేత ముఖ్య అతిథిగా పాల్గొని హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ మన దేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ సాంస్కృతి మరియు హిందూ సమాజం సమాజాన్ని చైతన్యవంతం చేసి మన దేశాన్ని తిరిగి విశ్వగురులుగా నిలపాలనే లక్ష్యంతో నేటి కాల మన పరిస్థితిలో ఎదురవుతున్న అనేక సవాలను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమని వారు అన్నారు హిందూ సమాజం పట్ల గౌరవం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవా గుణం వంటి వాటిని వికసింప చేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 1925లో ప్రారంభించబడింది 100 సంవత్సర సుదీర్ఘ ప్రయాణంలో సంఘ విజయ గాథను గుర్తు చేసుకుంటూ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హిందువులు హాజరయ్యారు కొడకంచి గ్రామంలోని పుట్టగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందర్నీ ఆకట్టుకున్నారు ఎంతో అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళన ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది హిందూ జాగరణ మండల అధ్యక్షులు ఆనంద్ చారి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలు యువకులు పెద్దలు వక్తలు ఉపాధ్యాయులు మేధావులు వివిధ గ్రామాల ప్రజలు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని విశిష్ట అతిథుల సందేశాన్ని శ్రద్ధగా ప్రతి ఒక్కరు వీక్షించారు అదేవిధంగా చిన్నారుల ఆటపాటలు నృత్యాలతో ఉత్సవాన్ని ఘనంగా వీక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరు పాల్గొని ఘనంగా హిందూ సమ్మేళన ఉత్సవాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి కష్టపడ్డా ప్రతి ఒక్కరికి హిందూ సమ్మేళన సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# చేలలోనే జొన్న నిల్వలు

రాత్రి, పగలు కాపల కాస్తున్న అన్నదాతలు
పంట ఉత్పత్తుల కొనుగోళ్ల కోసం ఎదురుచూపు
కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయని కాంగ్రెస్ సర్కారు
మద్దతు ధరతో కొనుగోలు చేయాలని వేడుకోలు



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా రైతులు యాసంగిలో పండించిన జొన్నలను అమ్ముకోవడానికి ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొన్నది. పంట చేతికొచ్చిన కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం ప్రకటన చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రైతులు ఏటా యాసంగిలో జొన్న సాగు చేస్తారు. వానకాలంలో అధిక వర్షాల కారణంగా రైతులు పత్తి, సోయా పంటలను నష్టపోయారు. ఈ నష్టాన్ని కొంత వరకు పూడ్చుకుందామనుకున్న రైతులకు నిరాశే మిగులుతున్నది.
ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, మద్దతు ధర చెల్లించకుండా ఉండడంతో రైతులు ప్రైవేటులో అమ్మి నష్టపోతున్నారు. కాగా.. బీఆర్ఎస్ హయాంలో వానకాలం, యాసంగి పంట ఉత్పత్తులను మద్దతు ధరతో కొనుగోలు చేశారు. కోతకు రాకముందుగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోళ్లకు ప్రణాళికలు రూపొందించి, గ్రామాలవారీగా పంటను సేకరించింది. ప్రస్తుతం రైతులు పంట ఉత్పత్తులను అమ్ముకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జొన్న పంటను కొనుగోలు చేయాలంటూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మార్క్‌ఫెడ్ అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇండ్లు, చేల వద్ద పంటను నిల్వ చేసుకొని రాత్రి, పగలు కాపల కాస్తున్నారు. వర్షం వస్తే తడుస్తాయని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరతో జొన్న పంటను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**కొనుగోళ్లు ప్రారంభించాలి..**
నేను యాసంగిలో పదెకరాల్లో జొన్న సాగు చేశా. ఎకరాకు 22 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటికే పంటను కోసి గ్రామ శివారులో నిల్వ చేశా. ప్రభుత్వం జొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేసే విషయంలో ప్రకటన చేయలేదు. ప్రైవేటులో పంటను అమ్ముకుందామంటే క్వింటాలుకు రూ.2500 వరకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారని ఎదురు చూస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పూర్తిస్థాయిలో కొనుగోలు చేశారు. ప్రభుత్వం రైతులు నష్టపోకుండా కేంద్రాలను వెంటనే ప్రారంభించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి.

# అందరి చూపూ.. జగిత్యాల సభవైపే



**జగిత్యాల :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండున్నరేళ్లలో ఏ ఒక్క వాగ్దానాన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. పైగా అన్ని వర్గాలనూ మభ్యపెడుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ నాయకులకు చేదు అనుభవం కూడా ఎదురవుతున్నది. మరోవైపు పార్టీలోనూ సీనియర్లను కాదని ఫిరాయింపు దారులకు ప్రాధాన్యం ఇస్తుండడంపైనా అసహనం కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే మాజీమంత్రి, సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, పార్టీ ఫిరాయింపుదారులకు అందలం ఎక్కిస్తూ కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన నాయకులు, కార్యకర్తలను చిన్నచూపు చూడడాన్ని నిరసిస్తూ ఇటీవలే కాంగ్రెస్‌ను వీడడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్ రెడ్డి సమ్మతిని తెలియజేశారు. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమరశంఖం పూరిస్తూ, జీవన్‌రెడ్డిని తమతో కలుపుకొని కాంగ్రెస్‌పై యుద్ధం చేసేందుకు ఈ నెల 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని వారం క్రితమే నిర్ణయించగా, అప్పటి నుంచే అందరి చూపూ సభపైనే నెలకొన్నది.

**కేసీఆర్ ప్రసంగంపైనే ఆసక్తి**
జగిత్యాల జిల్లాలోని 20 మండలాల పరిధిలోని గులాబీ శ్రేణులు పల్లెలు, పట్నాల్లోని గడప గడపకూ కలియదిరుగుతూ, సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, విజయవంతం చేయాలని కోరుతున్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మళ్లీ పోరాటం చేస్తేనే తెచ్చుకున్న తెలంగాణలో తిరిగి బాగుపడుతామని, అందుకు కేసీఆర్ జగిత్యాల సభతోనే నాంది పడుతుందని పేర్కొంటున్నారు. కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, రైతుసంఘాలతో గులాబీ శ్రేణులు సమావేశాలు నిర్వహించి సభను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఇక జగిత్యాల జైత్రయాత్ర బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారు.
దాదాపు ఏడాది తర్వాత కేసీఆర్ సభలో పాల్గొనేందుకు వస్తుండడం, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని నేపథ్యంలో కేసీఆర్ ప్రసంగం ఎలా ఉంటుంది? సమస్యలను ఆయన ఏవిధంగా అడ్రస్ చేయనున్నారు? అనే విషయాలపై చర్చిస్తున్నారు. పదునైన ప్రసంగం, ఘాటైన పదజాలం, అచ్చతెలంగాణ జాన తనం కలగలిపి సాగే కేసీఆర్ ప్రసంగాన్ని మరోసారి వినేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. రైతు భరోసా మూడు సార్లు అందకపోవడం, రైతు బీమా సైతం సందిగ్ధంలో పడడం, రైతుకూలీలకు ప్రభుత్వ సాయం ఇప్పటి వరకు కార్యరూపం దాల్చకపోవడం, నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఉద్యోగాల ప్రకటన లేకపోవడం, జాబ్ క్యాలెండర్ ప్రకటన చేయకపోవడంతో ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు. ఇక రేషన్‌కార్డుల తొలగింపు, కరెంట్ కోతలు తదితర అంశాలపై సైతం ప్రజలు కోపాన్ని ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పెన్షనర్లకు ఇప్పటి వరకు వారి జీపీఎఫ్ ఇతర బెనిఫిట్స్ లేకపోవడం, అనారోగ్యానికి వైద్యం చేయించుకునే స్థితి సైతం లేకపోవడంతో వారు సైతం ప్రభుత్వంపై పట్టరాని కోపంతో ఉన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు జగిత్యాల సభకు తరలివచ్చేందుకు రెడీ అవుతున్నారు. కుల సంఘాలు, విద్యార్థులు, పీఆర్సీ నుంచి మొదలు కొని ఎలాంటి ప్రయోజనాల అమలుకు నోచుకోని ప్రభుత్వ ఉద్యోగులు సభపై ఆసక్తి చూపుతున్నారు. రేవంత్‌రెడ్డిని నమ్మిమోసపోయామని వారంతా వాపోతున్నారు. కేసీఆర్ జగిత్యాల సభలో తమ సమస్యలను అడ్రస్ చేస్తే వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉందని, ఒకవేళ పరిష్కారం లభించకపోయినా, భవిష్యత్‌లో కేసీఆర్ సర్కార్ వచ్చాకైనా తమకు ప్రయోజనం కలుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**జీవన్‌రెడ్డి చేరికపైనా**
సీనియర్ నాయకుడు, మాజీమంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతుండడంపై ప్రజల్లోనూ, విశ్లేషకుల్లోను ఉత్సుకత నెలకొంది. రైతు నాయకుడిగా, నిజాయితీ పరుడైన రాజకీయవేత్తగా జీవన్‌రెడ్డి పేరు సంపాదించారు. ఉమ్మడి కరీంనగర్‌తో పాటు, ఉత్తర తెలంగాణలో కీలక నాయకుడిగా ఉన్నారు. ప్రజాసంబంధాలు కలిగిన అనుభవజ్ఞుడైన నాయకుడు బీఆర్ఎస్‌లో చేరుతుండడం, అటు బీఆర్ఎస్‌కు, ఇటు జీవన్‌రెడ్డికి ఇద్దరికి కలిసి వస్తుందన్న చర్చ నడుస్తున్నది. జీవన్‌రెడ్డికి సైతం జగిత్యాల జిల్లాతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు ఉండడంతో వారు సైతం తమ పరిధిలో సమావేశాలు నిర్వహించుకొని సభను విజయవంతం చేసే దిశగా పనిచేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకున్నా జగిత్యాల సభ ముచ్చటనే వినిపిస్తుండడం విశేషం. ఒకవైపు బీఆర్ఎస్ శ్రేణులు, మరో వైపు జీవన్‌రెడ్డి అనుచరులు, రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు సభపై ఆసక్తిచూపుతున్న నేపథ్యంలో 'జైత్రయాత్ర' జన ప్రభంజనాన్ని సృష్టించే పరిస్థితులు కనిపిస్తున్నాయన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**గులాబీమయం**
జగిత్యాల జిల్లా కేంద్రం గులాబీమయమైంది. మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఈ నెల 20న బీఆర్ఎస్‌లో చేరుతున్న నేపథ్యంలో జిల్లాకేంద్రంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఎటు చూసినా గులాబీ శ్రేణులతో సందడి కనిపిస్తున్నది. జిల్లా కేంద్రంలోని ప్రతీ రోడ్డులో పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎటు చూసినా కేసీఆర్, కేటీఆర్, జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, విద్యాసాగర్‌రావు, దావ వసంత, కార్యకర్తలు, నాయకుల ఫొటోలతో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు కనువిందు చేస్తున్నాయి.

# మట్టి కట్ట పనులు నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం




**చౌటుప్పల్ :** మట్టి కట్ట ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, పాత తాసిల్దార్ కార్యాలయం నుంచి వలిగొండ రోడ్డు వరకు పిల్లర్లతో కూడిన వంతెన నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పనులు నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే సంతోష పడుతామని.. దానికోసం చేస్తున్న పైరవీలు ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సుకోసం చేయాలని ఎద్దేవ చేశారు. మట్టి కట్ట పనులు నిలిపివేసినందుకు కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులను తక్షణమే కలవాలని చురకలు వేశారు. లేనియెడల ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేను తిరగనివ్వమని హెచ్చరించారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నేషనల్ హైవే విస్తరణ నేపథ్యంలో జరుగుతున్న పనులను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వ్యాపారవర్గాలు, పట్టణ ప్రజలతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో 65వ జాతీయ రహదారిపై ఆయన నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మట్టి కట్ట మూలంగా వ్యాపారాలకు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. దీనితో పట్టణ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఎన్ హెచ్ ఎ ఐ పీడి శ్రీనివాసరావును కూడా కలిసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్న అభ్యంతరాలు తమకు ఇప్పటివరకు ఎవరు చెప్పలేదని చెప్పారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతినిత్యం ఈ సమస్యపై ప్రజలు, వ్యాపార వర్గాలు తమ దృష్టికి తెస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## జడ్పీటీసీ రేసులో అడపా అనిల్ చౌదరి.

ఎమ్మెల్యే రాగమయికి అత్యంత సన్నిహితుడు..
దయానంద్ కి ముఖ్య అనుచరుడిగా...



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ ఏప్రిల్ 19 తల్లాడ** తల్లాడ: నూతనకల్ లో జన్మించి చిన్న వయస్సు నుండే ప్రజలకు సేవ చేయాలని తపన ఎంతో ఉండేది, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయికి అత్యంత సన్నిహితుడు, దయానంద్ కు ముఖ్య అనుచరుడి గా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గురువుకు తగ్గ శిష్యుడుగా ప్రజల్లో మమేకమై అందరిలో ఒకడిగా ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుతు బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఉచిత వైద్య శిబిరాలు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. మట్టా ఆశా హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట ఎంతో మందికి సహాయం చేస్తూ తన బిజినెస్ చూసుకుంటూ మండల స్థాయి నుండి జిల్లా యువజన నాయకుల వరకు ఎదిగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న అతని నీ ప్రజలు జడ్పీటీసీ గా చూడాలని తల్లాడ మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారుద

## జే.కే.యం సోలార్ ఎనర్జీ కార్యాలయము ప్రారంభించిన,

డా.తుమ్మల యుగంధర్.



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ 19 ఏప్రిల్ :** ఖమ్మం బైపాస్ రోడ్ లోని టీ.వీ.ఎస్ షోరూం కు ఎదురుగా ఉన్న బిల్డింగ్ లో, ఆదివారం జే.కే.యం సోలార్ ఎనర్జీ కార్యాలయము మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఖమ్మం ప్రజలకు సోలార్ విద్యుత్ అనేది ఒక అద్భుత అవకాశంగా భావించాలి. ఈ జే.కే.యం సోలార్ ఎనర్జీ స్థాపించిన, మెర్సీ ఏంజెల్ జె.కె మహేష్ కు అభినందనలు తెలియజేస్తూ, ఈ సోలార్ పథకం ద్వారా మీరు 78,000 సబ్సిడీ ఉంది. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి, ఆదాయం పొందే విధంగా, మిగులు విద్యుత్ ను ప్రభుత్వ సంస్థలకు అమ్ముకొని ఆదాయం పొందవచ్చు అని, ఈ సందర్భంగా తెలియజేసారు. జే.కే.యం సోలార్ ఎనర్జీ అధినేత మెర్సీ ఏంజెల్ జె.కె మహేష్ మాట్లాడుతూ, విద్యుత్ బిల్లు భారం, కాలుష్యం తగ్గించేలా, పీ.ఎం సూర్యఘర్ పథకంతో 3 కిలో వాట్ -10 కిలో వాట్ సోలార్ కి, రూ.78,000/- వరకు సబ్సిడి పొంది, కరెంటు బిల్లు భారాన్ని తగ్గించి, ఆదా-ఆదాయం పొందే విధంగా మీ ఇంటిపై సోలర్ ఏర్పాటు చేసుకొనే వారికి సబ్సిడితోపాటు మిగులు విద్యుత్ ను ప్రభుత్వ సంస్థలకు అమ్ముకొని, ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం సోలార్ ఉపయోగాలు వివరిస్తూ, ప్రతి నెల 360-750 యూనిట్స్ జనరేట్ కి అవకాశం. ప్రతి నెల మీరు చెల్లించే విద్యుత్ బిల్లుకు బదులుగా 5-10సంవలు ఈజీ ఈ.ఎం.ఐ చెల్లించకుంటే 20-25 సంవల వరకు ఉచితంగా విద్యుత్ వాడుతూ, మిగిలిన విద్యుత్ను ప్రభుత్వానికి ఇచ్చి ఆదాయం పొందవచ్చు. ఈ సోలార్ యూనిట్ కు 25 సంవల వారంటీ మరియు 5 సంవల ఉచిత సర్వీస్ ఉంటుంది. మీవద్ద 0 డౌన్ పేమెంట్, 0 సర్వీస్ చార్జి, 0 సైట్ విసిట్ చార్జి 0 అప్లికేషన్ చార్జి మరియు మీ వద్ద నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈజీ ఈ.ఎం.ఐ తో ఇన్స్టాలేషన్ చేస్తాము. ఉచిత సర్వీస్ అందిస్తాము. విద్యుత్ ఖర్చులు తగ్గించి గ్రీన్ పవర్ సాదించేందుకు ఇది ఒక మార్గం. మొదటి 100 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అదనంగా రు.10,000/- వరకు డిస్కౌంట్ ఇవ్వబడును. మీ గృహ మరియు వ్యవసాయ అవసరాలకు సోలార్ ఫెన్సింగ్ లైట్, పొలాల బోర్ మరియు పంపుసెట్ లకు, పరిశ్రమలకు సోలార్ ఫిట్టింగ్ చేయబడును అని తెలుపుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ యర్లగడ్డ హనుమంతరావు, డివిజన్ కార్పరేటర్ రాపర్తి శరత్, మహ్మద్ అశ్రీఫ్, విగ్నేష్ , యుగంధర్, బద్రుల్ల, నరాల నరేష్, మూర్తి, కిరణ్, బాచి, ఉదయ్, క్రాంతి, ఓం ప్రకాష్, సుమన్, సందీప్, దినాకర్, అశోక్, ముజీబ్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2లో ఓవర్ బర్డెన్ పనులు అడ్డుకున్న రాజపూర్ గ్రామస్తులు

**రామగిరి :** సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 ప్రాజెక్టులో జరుగుతున్న ఓవర్ బర్డెన్ (రాదీ) పనులను రాజపూర్ గ్రామస్తులు ఆదివారం అడ్డుకున్నారు. ప్రాజెక్టులో భాగంగా సీ-5 కాంట్రాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్వారీ పనుల సమయంలో జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా భారీగా దుమ్ము, ధూళి వ్యాపిస్తున్నదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుమ్ము కారణంగా గ్రామంలో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని, రోజువారీ జీవనం దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలపై కూడా ధూళి పడుతూ నష్టాలు కలుగుతున్నాయని రైతులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు పనులు నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం, నీటిని స్ప్రే చేయడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చలు జరిపారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు తమ ఆందోళనను విరమించినట్లు తెలిసింది. ఈ ఘటనతో కొంతసేపు ఓసీపీ-2లో పనులు నిలిచిపోయాయి.

## కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు : మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ జగిత్యాల సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళుతూ మార్గమధ్యలో కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 20 వ తేదీన జగిత్యాలలో కేసీఆర్ సభ ఘనంగా జరుగుతదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదు.. ప్రజల్లోకి రావడలేదని పదేపదే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు . కేసీఆర్ జగిత్యాల సభ రోజే రైతు బంధు నిధులు విడుదల చేయడం, మేడిగడ్డ రిజర్వాయర్ సందర్శన ఎందుకు..? అని ప్రశ్నించారు. పదేండ్ల కేసీఆర్ పాలన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. రైతులకు పంట పెట్టుబడి క్రింద ఎకరానికి రూ.10 వేలు చొప్పున రైతుబంధు సాయం అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు కేసీఆర్ ప్రభుత్వం అందించింది. అన్ని వర్గాల

బిజినెస్

## కొత్త ఫోన్: ఒప్పో ఎఫ్33 సిరీస్ వచ్చేసింది..



న్యూఢిల్లీ: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ ఒప్పో తన ఎఫ్33 5జీ సిరీస్ స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్లో లాంచ్ చేసింది. 'ఒప్పో ఎఫ్33 5జీ', 'ఒప్పో ఎఫ్33 5జీ ప్రో' అనే రెండు మోడళ్లు ఉన్నాయి. వీటిలో 6.57 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ (ఎఫ్‌హెచ్‌డీం) రిజల్యూషన్‌తో పాటు 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ గల అమోలెడ్ డిస్‌ప్లేను ఉంది. రెండు ఫోన్లు కూడా 50ఎంపీ ం 2ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా, 50ఎంపీ సెల్ఫీ కెమెరా కలిగి ఉన్నాయి. 4కే వీడియో రికార్డింగ్ లేటెస్ట్ అండ్ పవర్ ఫుల్ ఏఐ కెమెరా ఫీచర్స్ ఉన్నాయి. 7000 ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఉంది. 80డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ చేస్తోంది. ఐపీ66, ఐపీ68, ఐపీ69కే ప్రీమియం డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెంట్ సపోర్ట్‌లున్నాయి. ఈ రెండు ఫోన్లు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లో ఏప్రిల్ 26 నుంచి సేల్‌కు అందుబాటులో ఉంటాయి. ఒప్పో ఎఫ్33 5జీ ధర: 6జీబీ ర్యామ్ ం 128జీబీ స్టోరేజ్ కలిగిన వేరియంట్ ధర రూ. 31,999గా ఉంది. 8జీబీ ర్యామ్ ం 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 34,999, 8జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 37,999గా ఉన్నాయి. ఒప్పో ఎఫ్33 ప్రో 5జీ ధర: 8జీబీ ం 128జీబీ వేరియంట్ ధర రూ.37,999, 8జీబీ ం 256జీబీ వేరియంట్ ధర రూ.40,999గా ఉన్నాయి.

## స్మార్ట్‌ఫోన్‌ల్లో 'ఆధార్' ప్రీ-ఇన్‌స్టాలేషన్‌పై అప్‌డేట్

స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల ప్రయోజనాలు, టెక్ కంపెనీల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో విక్రయించే యాపిల్, శామ్‌సంగ్ వంటి ప్రముఖ కంపెనీల ఫోన్లలో ఆధార్ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ (ప్రీ–ఇన్‌స్టాలేషన్) చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ప్రస్తుతానికి పక్కన పెట్టింది. గత కొద్ది కాలంగా ఈ అంశంపై పరిశ్రమ వర్గాల్లో జరుగుతున్న చర్చకు ఈ నిర్ణయంతో తెరపడినట్లయింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం, స్మార్ట్‌ఫోన్‌ల్లో ఆధార్ యాప్‌ను తప్పనిసరిగా చేర్చాలన్న ప్రతిపాదనపై యాపిల్, శామ్‌సంగ్ వంటి గ్లోబల్ టెక్ కంపెనీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ చర్చల అనంతరం స్మార్ట్‌ఫోన్లలో ఆధార్ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయడం సరైన నిర్ణయం కాదని కేంద్రం భావించినట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ధ్రువీకరించింది. సాధారణంగా ఫోన్ కొన్నప్పుడు అందులో ఉండే క్యాలెండర్, కాలిక్యులేటర్ లేదా గడియారం వంటి యాప్‌ల మాదిరిగానే ఆధార్ యాప్‌ను కూడా ఫోన్ తయారీ దశలోనే ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం తొలుత భావించింది. 134 కోట్ల మంది భారతీయులకు సంబంధించిన 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఆధార్) ఆధారిత సేవలను సులభతరం చేయడం దీని లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా బ్యాంకింగ్, టెలికాం, ఇతర ప్రభుత్వ సేవలకు డిజిటల్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని భావించారు. అయితే, వినియోగదారుల గోప్యత, ఫోన్ సాఫ్ట్‌వేర్ పనితీరుపై ఇది ప్రభావం చూపుతుందని కంపెనీలు ఆందోళన వ్యక్తం చేశాయి. గతంలో సంచార్ సాథీ (మోసాలను నివేదించే యాప్)ను 90 రోజుల్లోగా అన్ని మొబైళ్లలో ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పుడు కూడా మొబైల్ కంపెనీల నుంచి ఇలాంటి ప్రతిఘటనే ఎదురైంది.

# మెటాలో భారీ లేఆఫ్‌లు.. 16,000 మందిపై వేటు?




సోషల్ మీడియా దిగ్గజం మెటా ప్లాట్‌ఫార్మ్స్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. రాబోయే నెలల్లో సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగించాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా మొదటి దశ మే 20న ప్రారంభం కానుందని, తొలి విడతలోనే దాదాపు 8,000 మంది ఉగ్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఇది మెటా ప్రపంచ శ్రామిక శక్తిలో సుమారు 10 శాతం వంతు కావడం గమనార్హం. మార్క్ జుకర్‌బర్గ్ నాయకత్వంలోని మెటా, ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తులో కార్యకలాపాలను మరింత ఆటోమేషన్ చేసే దిశగా కంపెనీ తన శ్రామిక శక్తిని పునర్నిర్మిస్తోంది. కేవలం ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కోసమే ఏడాదికి సుమారు 135 బిలియన్ డాలర్ల భారీ వ్యయాన్ని కంపెనీ ప్రణాళిక చేస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పుల వల్లే ప్రస్తుత ఉద్యోగ కోతలు అనివార్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2022, 2023 మధ్య కాలంలో మెటా దాదాపు 21,000 మంది ఉద్యోగులను తొలగించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అధిక విస్తరణ, తదనంతర ఆర్థిక మందగమనం వల్ల ఆ నిర్ణయాలు తీసుకున్నట్లు అప్పట్లో కంపెనీ వెల్లడించింది. తాజాగా ఇప్పుడు ఏఐ పురోగతి, ఉద్యోగుల ఉత్పాదకతను ప్రాతిపదికగా తీసుకుని తుది జాబితాను ఎగ్జిక్యూటివ్‌లు సిద్ధం చేస్తున్నారు. నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, స్టాక్ మార్కెట్‌లో కంపెనీ పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ లేఆఫ్‌లు సాగనున్నాయి. 2026 చివరి నాటికి మరిన్ని ఉద్యోగ కోతలు ఉండే అవకాశం ఉందని, దీనివల్ల ప్రభావితమయ్యే మొత్తం ఉద్యోగుల సంఖ్య 16,000కు చేరుకోవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామం ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరోసారి తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది.

## కాగ్నిజెంట్ సీఈవోకి భారీ వేతనం.. రూ.కోట్లలో హైక్




కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ ఎస్ 2025 సంవత్సరానికిగాను మొత్తం 10.6 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 88.5 కోట్లు) వేతనాన్ని అందుకున్నారు. ఇది మునుపటి ఏడాదితో పోలిస్తే దాదాపు 29 శాతం పెరుగుదల కావడం గమనార్హం. ఈ వేతనంలో 1.3 మిలియన్ డాలర్లు బేసిక్ పే, 4.3 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం, 4.9 మిలియన్ డాలర్ల ఆర్‌ఎస్‌యూ (ఈక్విటీ పరిహారం) చెల్లింపులు ఉన్నాయి. అయితే, ఆయన టార్గెట్ టోటల్ డైరెక్ట్ కాంపెన్సేషన్ 19 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువగా ఉంది. ఎందుకంటే పనితీరు ఆధారిత పీఎస్‌యూ (గ్రూఖ) (గ్రాంట్లు భవిష్యత్తులో లభించనున్నాయి. కాగా, ఇదే ఏడాది భారత ఐటీ రంగంలో అత్యధిక వేతనం పొందిన సీఈఓగా హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ సి.విజయకుమార్ (10.8 మిలియన్ డాలర్లు) నిలవగా, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ రూ. 80.6 కోట్లు, విప్రో సీఈఓ శ్రీనివాస్ పల్లియా రూ. 53.6 కోట్లు ఆర్జించారు. కంపెనీ ఆర్థిక పనితీరు విషయానికొస్తే, కాగ్నిజెంట్ 2025లో అంచనాలను మించి రాణించింది. కృత్రిమ మేధ (ఏ×), నైపుణ్యం కలిగిన మానవ వనరులు, భారీ ఒప్పందాలపై పెట్టుబడులు పెట్టడం ద్వారా కంపెనీ ఆదాయం 7 శాతం పెరిగి 21.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆపరేటింగ్ మార్జిన్ కూడా కంపెనీ అంచనా వేసిన 15.3–15.7 శాతం కంటే మెరుగ్గా 15.8 శాతంగా నమోదైంది. గతంలో ఎదుగుదల విషయంలో వెనుకబడిన తమ సంస్థ, ఇప్పుడు ప్రత్యర్థి కంపెనీల మధ్య అగ్రస్థానానికి చేరుకుందని రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కంపెనీ సీఎఫ్ఓ జతిన్ దలాల్ కూడా తన లక్ష్యం కంటే అధికంగా 6.6 మిలియన్ డాలర్ల పరిహారాన్ని అందుకున్నారు. ఇక కంపెనీలోని వేతన వ్యత్యాసాల విషయానికి వస్తే, సీఈఓ వేతనానికి, సాధారణ ఉద్యోగి వేతనానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ ఉద్యోగి సగటు వేతనం 45,138 డాలర్లుగా ఉండగా, సీఈఓ వేతన నిష్పత్తి 477:1గా నమోదైంది. అమెరికాలో సగటు ఉద్యోగి వేతనం 1,40,739 డాలర్లుగా ఉండటంతో అక్కడ నిష్పత్తి 153:1గా ఉంది. అయితే, జీవన వ్యయ సర్దుబాటు చేయకుండా లెక్కిస్తే, భారతీయ ఉద్యోగి సగటు వేతనం కేవలం 14,136 డాలర్లు (సుమారు రూ. 11.8 లక్షలు) మాత్రమే. ఈ క్రమంలో సీఈఓ, భారతీయ ఉద్యోగి వేతన నిష్పత్తి అత్యధికంగా 1,523:1గా ఉండటం గమనార్హం. ప్రస్తుతం కాగ్నిజెంట్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,51,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఇందులో మెజారిటీ వాటా భారత్‌దే కావడం విశేషం. మన దేశంలో 2,56,900 మంది ఉద్యోగులు ఉండగా, ఉత్తర అమెరికాలో 41,600 మంది, యూరప్‌లో 14,600 మంది, బ్రిటన్‌లో 7,800 మంది పనిచేస్తున్నారు. కంపెనీ తన మార్జిన్లను మెరుగుపరుచుకుంటూ ఆదాయ వృద్ధి అంచనాలను 4 శాతం నుండి 6.5 శాతానికి పెంచడం, భవిష్యత్తులో ఐటీ మార్కెట్లో సంస్థ మరింత పట్టు సాధిస్తుందనే సంకేతాలను ఇస్తోంది.

# టీ20ల్లో సంచలనం.. వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!



పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్. ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(ఖబశ్రీనవవజూ ్ఘఝుజ) రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.

### అగ్రస్థానంలో అర్ష్‌దీప్

భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ (165 ఇన్నింగ్స్‌లు)లు నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే.. డ్వేన్ బ్రావో (వెస్టిండీస్), సునీల్ నరైన్(వెస్టిండీస్).. భారత బౌలర్లు భువనేశ్వర్ కుమార్, అమిత్ మిశ్రా, అశ్విన్, హార్దిక్ పాండ్యాలు సైతం రెండొందల వికెట్ల వీరుల జాబితాలో ఉన్నారు.

## అజింక్య రహానే చెత్త రికార్డు.. ఐపీఎల్ చరిత్రలోనే



ఐపీఎల్–2026లో కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే తన పేలవ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రహానే ఖాతా తెవకుండానే పెవిలియన్‌కు చేరాడు. రాజస్తాన్ పేసర్ నండ్రీ బర్గర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి రహానే ఔటయ్యాడు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. తద్వారా ఈ వెటరన్ ఆటగాడు ఓ అవాంఛనీయ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా రహానే నిలిచాడు. రహానే ఇప్పటివరకు 12 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ పార్థివ్ పటేల్(11) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో పార్థివ్‌ను రహానే అధిగమించాడు.

స్పోర్ట్స్

## 'ఆడందే ఆరెంజ్ క్యాప్ రేసులో ఉంటానా?'



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన స్ట్రైక్‌రేట్‌పై వస్తున్న విమర్శలకు క్లాసెన్ గట్టిగానే బదులిచ్చాడు. తన పని బ్యాటింగ్ చేయడం మాత్రమేనని, స్ట్రైక్‌రేట్ ఇతర విషయాలు పెద్దగా పట్టించుకోనని తెలిపాడు. అయితే స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్నప్పటికీ ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆరు మ్యాచ్‌ల్లో 283 పరుగులు సాధించిన క్లాసెస్ ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉండడం కొసమెరుపు. ఈ నేపథ్యంలోనే సీఎస్‌కేతో మ్యాచ్ అనంతరం క్లాసెన్ మాట్లాడాడు. 'నా పని బ్యాటింగ్ చేయడమే. ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వ ర్తిస్తున్నా. అయితే ఈ సీజన్‌లో నా స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్న సంగతి నాకు తెలుసు. కానీ నా బ్యాటింగ్‌తో జట్టుకు ఎంత ఉపయోగపడుతున్నాననేదే నాకు ముఖ్యం. స్ట్రైక్‌రేట్‌పై చింత లేదు. ఎందుకంటే క్రీజులో కుదురుకుంటేనే పరుగుల వస్తాయి.

అంతేకానీ కేవలం స్ట్రైక్‌రేట్‌పైనే దృష్టి సారిస్తే పరుగులు చేయడం సంగతి అటుంచితే జట్టుకు నష్టం చేకూరుతుంది. పరిస్థితులకు తగ్గట్లు ఆడుతానే తప్ప ప్రతీసారి బ్యాట్ నుంచి మెరుపులు రావాలంటే కష్టమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతగా ఆడాలి. ఆ పనిని నేను సరిగ్గానే చేస్తున్నా. అయినా నేను ఆడందే ఆరెంజ్‌క్యాప్ రేసులో టాప్‌లో ఉంటానా? ఇక కేప్‌టౌన్‌లోని ఐ జిమ్‌లో కండ్లకు సంబంధించి నేను తీసుకున్న శిక్షణ ఒత్తిడిని దూరం చేసింది. కేవలం రోజు 10 నిమిషాల పాటు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకోవడం చాలా ఉపయోగపడింది.' అని చెప్పుకొచ్చాడు. సీజన్‌లో భాగంగా ఎస్‌ఆర్‌హెచ్ మూడో విజయాన్ని నమోదు చేసకుంది. శనివారం సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అభిషేక్, క్లాసెన్‌లు అర్ధసెంచరీలతో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులకు పరిమితమైంది. మూడు విజయాలతో పట్టికలో నాలుగో స్థానానికి చేరిన ఎస్‌ఆర్‌హెచ్ తన తర్వాతి మ్యాచ్ ఏప్రిల్ 21న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది.


## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశు రామ్' మోషన్ పోస్టర్ రిలీజ్


భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశు రామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది. కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం.



## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!

భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## నభా నటేశ్ నాగబంధం మూవీ.. మరో సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న మూవీ నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌తో పాటు టీజర్ కూడా చేశారు. వీటికి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీని ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. సుర సుర అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. కనకవ్వ, నల్గొండ గద్దర్, అనురాగ్ కులకర్ణి, కాల భైరవ, మంగ్లీ, సాహితి చాగంటి ఆలపించారు. ఈ పాటను జునైద్ కుమార్, అభే కంపోజ్ చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 3న థియేటర్లలో రిలీజ్ కానుంది.



## 17 రోజుల్లో రూ.200 కోట్లు.. రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'

ఇంటర్నెట్‌డెస్క్: మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం. 'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి. 'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.



## సబ్‌స్క్రిప్షన్ సెగ.. క్లారిటీ ఇచ్చిన టాలీవుడ్ హీరోయిన్

రీసెంట్ టైంలో ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్‌తో యాంకర్ విష్ణుప్రియ లాంటి వాళ్లు లక్షలు సంపాదిస్తున్నారనే విషయం హాట్ టాపిక్ అయిపోయింది. ఇందులో భాగంగా రూ.399 కడితే అర్ధ నగ్న వీడియోలు పోస్ట్ చేస్తుందనే ఆరోపణలతో ఈమెపై విజయవాడలో కేసు కూడా పెట్టారు. ఈ ఫిర్యాదు మాటేమో గానీ ఈ వివాదం జరగక ముందు విష్ణుప్రియకు ఉన్న సబ్‌స్క్రైబర్స్ ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరిగారు. ఈమె సంగతి పక్కనబెట్టి తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్లపై పడ్డారు. వకీల్‌సాబ్, మల్లేశం తదితర సినిమాల్లో నటించిన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ పేరిట లక్షల సంపాదించేస్తుందని విష్ణుప్రియని వదిలేసి ఈమెపై పడ్డారు. దీంతో తప్పక ఈ వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. తను ఈ సబ్‌స్క్రిప్షన్‌ని మొదలుపెట్టింది అంతా ఓ కమ్యూనిటీలా కలిసి ఉండేందుకే అని చెప్పుకొచ్చింది. అలానే తన దినచర్యలో చేసే వాటి గురించి చెప్పేందుకే ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టానని చెబుతూ.. గతేడాది ఏప్రిల్ 7వ తేదీన పోస్ట్ చేసిన వీడియోని ఇప్పుడు షేర్ చేసింది. ఈ వీడియోలో అనన్య.. ఓం నమః శివాయ మంత్రాన్ని 21 రోజులు 108 సార్లు చదివితే మనసు ప్రశాంతంగా మారుతుందని చెబుతూ కనిపించింది. అలా 2025లోనే సబ్‌స్క్రిప్షన్ గురించి వీడియో చేసి రిలీజ్ చేశానంటూ అనన్య క్లారిటీ ఇచ్చింది. ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ గురించి కొన్ని అనవసరమైన కామెంట్లు చూస్తున్నానని, అందుకే వివరణ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ వీడియో ద్వారా తను సబ్‌స్క్రిప్షన్‌లో గ్లామరస్ ఫొటోలు గానీ, బూతు కంటెంట్ గానీ పోస్ట్ చేయట్లేదని పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేసింది. మరి ఇప్పుడైనా ఈమెపై విమర్శలు తగ్గుతాయా లేదా అనేది చూడాలి?

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com